క్లుప్తంగా

పీఠాధిపతికి పాదపూజ



పీఠాధిపతికి పాదపూజ చేస్తున్న డాక్టర్ భీమేశ్వరజ్యోషి

మంత్రాలయం రూరల్: శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుభుదేంద్రతీర్థులకు కర్ణాటక రాష్ట్రంలోని హరినాడు ధర్మాధికారి డాక్టర్ భీమేశ్వరజ్యోషి ఆధ్వర్యంలో మంగళవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మ, శ్రీ రాఘవేంద్రస్వామి మూలబృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం శ్రీ మఠంలో ప్రత్యేక హోమాలు నిర్వహించి పీఠాధిపతి శ్రీ సుభుదేంద్రతీర్థులకు రజత మండపాన్ని విరాళంగా అందజేశారు. అందులో పీఠాధిపతిని ఆశీనులు చేసి పాద పూజ నిర్వహించారు. కార్యక్రమంలో మేనేజర్ ఎస్.కే.శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ ఐపీ.నరసింహామూర్తి, శ్రీపతాచార్, డాక్టర్ వాధిరాజాచార్, రమణరావు, హోసళ్లివ్యాసరాజాచార్, బిందుమాధవ్ తదితరులు ఉన్నారు.

కవి గద్వాల సోమన్నకు సత్కారం



గణితోపాధ్యాయుడు కవి గద్వాల సోమన్నను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

పెద్దకడబూరు : మండల పరిధిలోని హెచ్.మురవణి ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడిగా పనిచేస్తున్న బాలసాహిత్యవేత్త, కవి గద్వాల సోమన్న తాను రచించిన 30 పుస్తకాలను ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి పాఠశాలకు విచ్చేసిన కత్తి నరసింహారెడ్డికి బహుకరించారు. ఈ సందర్భంగా గద్వాల సోమన్నను ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి శాలువా, పూల మాలలతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

11న ఎల్లమ్మ జాతర



వై.ప్రదీప్‌కుమార్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందజేస్తున్న దృశ్యం

కోసిగి : కోసిగి ప్రజలు ఇలవేల్పు, శ్రీరేణుకా ఎల్లమ్మ దేవి జాతర ఫిబ్రవరి 11న జరగనున్నట్లు ఆలయ అర్చకుడు అయ్యన్నగౌడ్ తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి స్వగ్రామం రాంపురంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర యూత్ కమిటీ సభ్యుడు వై.ప్రదీప్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ మురళీమోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా గ్రామ పెద్దలతో కలసి జాతర మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో మండల నాయకులు హోళగుంద కోసిగయ్య, ముకుంద కృష్ణమూర్తి, కాంట్రాక్టర్ నాగరాజు, అంజి పాల్గొన్నారు

చిరుధాన్యాలతోనే ఆరోగ్యం

మంత్రాలయం రూరల్: చిరుధాన్యాలతోనే ఆరోగ్యమని గుంటూరు కమిషనరేట్ వ్యవసాయాధికారి విశ్వేశకరప్రసాద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిలకలడోణ ఆర్బీకే కేంద్రంలో చిరుధాన్యాల ఉత్పత్తిపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాగులు, సజ్జలు, అరికెలు, సామెలు ఎక్కువగా ఆహారంగా తీసుకోవడంతో భారత ప్రభుత్వం గుర్తించి చిరుధాన్యాల సాగును పెంచాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వివరించారు. సాగుకు అవసరమైన విత్తనాల వద్ద నుంచి మద్దతు ధర వరకు అన్ని ఏర్పాట్లు ప్రభుత్వమే తీసుకుంటుదని తెలిపారు. కార్యక్రమంలో ఏడీఏ మహ్మద్‌ఖాద్రి, ఏవో జీరా గణేష్, వ్యవసాయ సలహా మండలి చైర్మెన్ వెంకటరెడ్డి, సర్పంచ్ నాగమ్మ, ఎంపీటీసీ ఆకుల లక్ష్మి, ఏఈఓ నరసింహ తదితరులు ఉన్నారు.

నేడు రామలింగేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం

కోసిగి: మండల పరిధిలోని దుద్ది, కోల్మాన్‌పేట గ్రామాల ప్రజల ఆరాధ్యదైవం శ్రీరాజరాజేశ్వరిదేవి సమేత శ్రీ రామలింగేశ్వరస్వాముల ఆలయ పంచమ వార్షికోత్సవ పూజా మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త రామలింగప్ప తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బుధవారం తెల్లవారుజాము నుంచి ఆలయంలో గణపతిపూజ, గంగపూజ, ఉమామహేశ్వరపూజ, నవగ్రహపూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రామలింగేశ్వరస్వామికి మహా రుద్రాభిషేకం, వెండికవచ అలంకరణ, హోమాలు, మహా మంగళహారతులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఆదోని శ్రీరాజయోగి పంచలింగేశ్వరస్వామి ఆధ్వర్యంలో పూజలు కొనసాగుతున్నట్లు వివరించారు. భక్తుల కోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

అవ్వాతాతలకు ఆసరాగా సీఎం జగన్

- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి
- నాగనాథనహళ్లిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ఆదోని రూరల్ : దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అవ్వాతాతలకు పింఛన్ పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతినెలా ఒకటో తేదీనే ఇంటికే అందిస్తున్నారని, ఈ పింఛన్ వారికి ఎంతో ఆసరాగా మారిందని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నాగనాథనహళ్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి మూడున్నరేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను తెలియజేశారు. ఏవైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు.

జగనన్న పాలనపై సంతృప్తి

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై ప్రజలు ఎంతో సంతృప్తికరంగా ఉన్నారని ఎమ్మెల్యే అన్నారు. మూడున్నరేళ్ల పాలనలో 95 శాతానికిపైగా హామీలను నెరవేర్చిన ఘనత జగన్ మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించే దిశగా ప్రభుత్వం అడుగులేస్తుందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోయశాంత, నాయకురాళ్లు శ్రీలక్ష్మి, మంజుల, రేణుక, ఈఓపీఆర్‌డీ జనార్దన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగమల్లయ్య, గ్రామసర్పంచ్ వరదప్ప, వైస్ ఎంపీపీ నరేంద్రకుమార్‌రెడ్డి, నాయకులు హంల్తెప్ప, బాబు, రామలింగేశ్వరయాదవ్, మురళీ, రాముడు తదితరులు పాల్గొన్నారు.

సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలి



జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే సాయి, అధికారులు

ఆదోని అర్బన్ : పట్టణంలో మెడికల్ దుకాణాల్లో, హోల్‌సేల్ దుకాణాల్లో సమస్య ఎదురైతే వెంటనే ఔషధ నియంత్రణ తనిఖీ అధికారి దృష్టికి తీసుకొస్తే పరిష్కారమవుతుందని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఏరియా ఆస్పత్రి ఆవరణలో రూ.37 లక్షలతో నిర్మించిన నూతనంగా ఔషధ తనిఖీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, ఔషధ అధికారులు, డిప్యూటీ డైరెక్టర్ విజయ శేఖర్, అసిస్టెంట్ డైరెక్టర్ రమాదేవి పాల్గొన్నారు. రిబ్బన్ కట్ చేసి జ్యోతిప్రజ్వలన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో మెడికల్ దుకాణాలు, హోల్‌సేల్ దుకాణాదారుల ఆగడాలు, అక్రమాలు ఎక్కువైపోయాయన్న ఆరోపణలు ఉన్నాయన్నారు. అమ్మరాని మందులు ఏవైనా అమ్మితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఎవరైనాగానీ మందులు ఎక్కువ ధరకు అమ్ముతున్నారని తెలిస్తే వెంటనే డ్రగ్ ఇన్‌స్పెక్టర్ మురళీని సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ లింగన్న, మెడికల్ అసోసియేషన్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఎల్లమ్మవ్వకు పూజలు



యల్లమ్మవ్వకు మంగళహారతి ఇస్తున్న పూజారి

ఆదోని అర్బన్ : పట్టణశివారులోని ఎల్లమ్మవ్వ కొండలో వెలిసిన శ్రీ రేణుకా ఎల్లమ్మవ్వకు మాఘమాసం సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. వేకువజామునే అమ్మవారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రాష్ట్రాలు, ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆలయ ప్రాంగణంలో పిండివంటలు చేసి అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

2న క్రీడాపోటీలు

నందవరం: మండల పరిధిలోని జగ్గాపురం గ్రామంలో మారెమ్మ, దేవమ్మ, సుంకులమ్మ దేవర సందర్భంగా జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్స్ రాముడు, నరసన్న తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ అమ్మవార్ల దేవర సందర్భంగా గ్రామంలో 2వ తేదీన బాల, బాలికలకు పరుగు పందెం, లాంగ్ జంప్ పోటీలు నిర్వహించి విజేతలకు నగదు బహుమతులు అందించనున్నట్లు వెల్లడించారు. వివరాలకు ఫోన్ 95536 92664, 96405 57795 నంబర్లను సంప్రదించాలని చెప్పారు.

గూడ్స్ వాహనాల్లో ప్రయాణికులను ఎక్కిస్తే చర్యలు



లారీ, గూడ్స్ వాహనదారులతో మాట్లాడుతున్న ఎంవీఐ సిసిర దీప్తి

ఆదోని అర్బన్: గూడ్స్ వాహనాల్లో ప్రయాణికులను తరలించరాదని, నిబంధనలను అతిక్రమించి తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుని, జరిమానా విధిస్తామని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సిసిర దీప్తి అన్నారు. మంగళవారం స్థానిక ఆర్టీఓ కార్యాలయం వద్ద గూడ్స్ వాహనదారులు అధికంగా జరిమానాలు విధిస్తున్నారని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్టీఓ కార్యాలయ అధికారులకు, గూడ్స్ వాహనదారుల మధ్య వాగ్వాదం జరిగింది. ఎంవీఐ సిసిర దీప్తి మాట్లాడుతూ నిబంధనల ప్రకారంగా గూడ్స్ వాహనాల్లో ప్రయాణికులను తరలిస్తే వారికి అనుకోకుండా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత అని ప్రశ్నించారు. ప్రాణం విలువ ప్రాణం పోయిన తర్వాతే తెలుస్తుందని, తమ పనితాము చేస్తున్నామన్నారు. పలుమార్లు సమావేశాలు, రోడ్డుభద్రతా వారోత్సవాలు పెట్టినా ప్రయోజనం లేకుండా పోయిందని, దీంతో నిబంధనలు అతిక్రమించిన వారికి జరిమానా విధిస్తున్నామని చెప్పారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్

ఆదోని రూరల్: ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని ఆదోని సబ్‌కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. మంగళవారం ఆదోని మండలంలోని పెద్దహరివాణం గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కార్యాలయ ఆవరణలోని మరుగుదొడ్లను తనిఖీ చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించారు. హాస్పిటల్‌లోని ఓపీ రిజిస్టర్, హాజరు పట్టిక, ఫార్మా రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న ఆస్పత్రి భవనాన్ని పరిశీలించారు. ఈయన వెంట డాక్టర్ ఇమ్రాన్, రెవెన్యూ స్టిబంది ఉన్నారు.

ఆదోనిలో టిడ్కో గృహాల పరిశీలన

ఆదోని-సిరుగుప్ప రహదారిలో ఉన్న టిడ్కో గృహాలను సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్.. మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. గృహాల్లో సదుపాయాలు, లబ్ధిదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట ఏపీ టిడ్కో ఎస్సీ రాజశేఖర్, డీఈ హరికృష్ణ తదితరులు ఉన్నారు.

ఎన్టీఆర్ నగర్‌లో డ్రైనేజీ నిర్మాణం



డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకులు

కౌతాళం: మండల కేంద్రంలోని ఎన్టీఆర్‌నగర్‌లోని 5వ రోడ్డులో డ్రైనేజీని నిర్మిస్తున్నట్లు సర్పంచ్ పాల్ దినకర్, ఉప సర్పంచ్ తిక్కయ్య తెలిపారు. మంగళవారం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ప్రహ్లాదాచారి చేతులమీదుగా పనులను ప్రారంభించారు. సర్పంచ్, ఉపసర్పంచ్‌లు మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో అన్ని వీధుల్లో సిమెంటు డ్రైనేజీలు, రోడ్లు వేస్తామని తెలిపారు. అలాగే గ్రామంలోని అన్ని వీధుల్లో స్తంభాలకు బల్బులు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. పలు వీధుల్లో విద్యుత్ స్తంభాలకు పాడైపోయిన విద్యుత్ బల్బులు తీసి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న పంచాయతీ దృష్టికి తీసుకుని వస్తే వాటిని పరిష్కారిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఉమపతి, ఖాదర్‌బాషా ఉన్నారు.

వచ్చే ఏడాది మిర్చి క్రయ, విక్రయాలకు ఏర్పాట్లు



మార్కెట్‌యార్డులో ఇనాం టెండర్ నమోదును పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్

ఆదోని అర్బన్: వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా మిర్చి, ఇతర వ్యవసాయ ఉత్పత్తుల క్రయ, విక్రయాలు చేపట్టేందుకు మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేస్తామని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డును సబ్ కలెక్టర్ సందర్శించారు. ముందుగా టీఎంసీ పత్తియార్డులో పత్తి దిగుబడులను పరిశీలించారు. అక్కడున్న రైతులతో ధరలు ఎలా ఉన్నాయి, తూకాలు బాగా జరుగుతున్నాయా తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం యార్డులోని ఇనామ్ టెండర్‌హాలును సందర్శించి అక్కడ టెండర్ నమోదు విధానాన్ని, ల్యాబ్‌లోని వ్యవసాయ ఉత్పత్తుల నిర్ధారణ అంశాలను పరిశీలించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే సెక్రటరీ కార్యాలయంలో పత్తి, వేరుశనగ వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. మిర్చి, శనగలు యార్డును ఏర్పాటు చేయాలని వారు సబ్ కలెక్టర్‌ను కోరారు. వచ్చే డిసెంబర్‌లోగా యార్డులో మిర్చి, ఇతర వ్యవసాయ ఉత్పత్తుల క్రయ, విక్రయాలకు సహకరిస్తామని సబ్ కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో యార్డు సెక్రటరీ శ్రీకాంత్‌రెడ్డి, సహాయ కార్యదర్శి శాంతకుమార్ పాల్గొన్నారు.

త్వరితగతిన పనులు పూర్తి చేయాలి



ఆర్టీసీ బస్టాండు వద్ద డ్రైనేజీని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి

ఆదోని అర్బన్ : పట్టణంలోని డ్రైనేజీలు, శానిటేషన్ పనులు ఎప్పటికప్పుడు త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆయా కాలనీల్లో డ్రైనేజీలు, సచివాలయాలను తనిఖీ చేశారు. ఈ మేరకు ఆర్టీసీ బస్టాండు వద్ద చెత్త పేరుకుపోయిన మురుగు కాలువను పరిశీలించారు. ఎప్పటిప్పుడు డ్రైనేజీని శుభ్రపరిస్తే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఇలాంటివి పునరావృతమైతే చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. అలాగే 7వ వార్డులోని సచివాలయాన్ని తనిఖీ చేశారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ



మహిమస్వరూప్‌ను అభినందిస్తున్న కళాశాల కరస్పాండెంట్ మురళీ

ఆదోని అర్బన్ : తిరుపతిలో జరిగిన స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో పట్టణానికి చెందిన బాలాజీ జూనియర్ కళాశాల విద్యార్థి వెండి పతకం సాధించాడు. ఈమేరకు మంగళవారం జ్యోతిర్మయి విద్యాసంస్థ కరస్పాండెంట్ మురళీ బాబు విద్యార్థి మహిమస్వరూప్‌ను అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు సురేంద్ర, కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతు, అధ్యాపకులు పాల్గొన్నారు.

రమణీయం.. సిద్ధేశ్వరుడి రథోత్సవం



సిద్ధేశ్వర స్వామి మూలవిరాట్టు , సిద్ధేశ్వరుడి రథాన్ని లాగుతున్న భక్తులు

కౌతాళం: మండల పరిధిలోని హాల్వి గ్రామంలో వెలసిన సిద్ధేశ్వర స్వామి జాతర మహోత్సవం మంగళవారం వేలాది భక్తుల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగింది. సిద్ధేశ్వరస్వామికి మఠాధిపతులు తెల్లవారు జామున ప్రత్యేక పూజాలు, సుప్రభాత సేవ, మహామంగళహారతి, పంచామృతాభిషేకం, విశిష్ట పూజల అనంతరం భక్తుల్ని దర్శనానికి వదిలారు. జాతర మహోత్సవంలో పాల్గొనడానికి చుట్టు పక్కల గ్రామాల నుంచే కాక సూదూర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. సాయంత్రం 5 నుంచి ప్రారంభమైన రథోత్సవం రాత్రి 7 గంటల వరకు రమణీయంగా సాగింది. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కౌతాళం ఎస్‌ఐ నరేంద్రకుమార్ రెడ్డి గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

స్వామి వారిని దర్శించుకున్న ప్రదీప్‌రెడ్డి

సిద్ధేశ్వరస్వామిని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ప్రదీప్‌రెడ్డి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆయనకు మండల, గ్రామ నాయకులు చెన్నప్పధని, బసవరాజ్‌ప్పధని స్వాగతం పలికారు, స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేయించి, తీర్థప్రసాదాలను అందించారు.

గణాంక సర్వే వేగవంతం చేయండి



మాట్లాడుతున్న జిల్లా గణాంక శాఖ అధికారి రంగనాయకులు

నందవరం: గ్రామాల్లో చేపట్టే చిన్న, సన్నకారు, మధ్యతరగతి రైతుల భూ వివరాల సర్వే వేగవంతం చేయాలని జిల్లా గణాంక శాఖ అధికారులు వీఆర్వోలకు సూచించారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణాంక శాఖ అధికారి రంగనాయకులు మాట్లాడుతూ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కులాల వారీగా, లింగాల వారీగా(స్త్రీ, పురుషుడు) వివరాలు సక్రమంగా నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందించేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందన్నారు. మొదటి విడతలో భాగంగా సర్వే 40.05 శాతం పూర్తయిందని తెలిపారు. రైతుల వివరాలు పక్కాగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, 15వ తేదీ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. డిప్యూటీ తహసీల్దార్ రఘువీర, జిల్లా ఉప గణాంకాధికారి గంగన్న, ఇన్‌చార్జ్ గణాంకాధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గర్భిణికి ఆర్థిక సాయం

ఆదోని రూరల్ : మేజర్ పంచాయతీ మండిగిరిలోని భరత్‌నగర్‌కు చెందిన శ్రావణి అనే నిండు గర్భిణికి ఆర్థిక సాయం అదించి మానవత్వాన్ని చాటుకున్నారు ఆ గ్రామ మాజీ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి శేషిరెడ్డి. శ్రావణి ఎనిమిదో నెల గర్భిణి కాగా కడుపునొప్పి తట్టుకోలేక ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లింది. పరీక్షించిన వైద్యులు కడుపులో శిశువు మృతిచెందిందని, కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాలని సూచించారు. కనీసం రవాణా, ఇతర ఖర్చులకు లేక దిక్కుతోచనిస్థితిలో ఆమె ఇంటికి చేరుకుంది. స్థానిక ఈ విషయాన్ని వైఎస్సార్‌సీపీ నాయకుడి శేషిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి సొంతంగా రూ.3 వేలు, ఇతర నాయకులతో మరో రూ.2 వేలు సాయం అందించి కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం పంపించారు. ఆ కుటుంబ సభ్యులు శేషిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలి



నదికైరవాడిలో సాగు చేసిన వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

నందవరం: భూసార పరీక్షల ఆధారంగా రైతులు ఎరువులు వాడాలని, తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు సాధించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ పర్యవేక్షణ అధికారి విశ్వేశ్వరప్ప సూచించారు. మంగళవారం నదికైరవాడి గ్రామంలో సర్పంచ్ ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో వ్యవసాయాధికారులు క్లస్టర్ స్థాయి 'డాక్టర్ వైఎస్సార్ పొలంబడి' కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరి పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టి నాణ్యమైన దిగుబడులు పొందవచ్చన్నారు. విత్తనశుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని, విచక్షణా రహితంగా ఎరువులు, మందులు వాడొద్దన్నారు. తద్వారా భూసారం కోల్పోయి దిగుబడులు తగ్గిపోతాయని వివరించారు. రసాయన మందులు తగ్గించి, సేంద్రియం వైపు మళ్లాలన్నారు. అలాగే చిరుధ్యానాల సాగుపై దృష్టి సారించాలన్నారు. అనంతరం గ్రామంలో సాగు చేసిన వరి పంటను పరిశీలించారు. ప్రతి 2 సెం.మీ లకు 20 సెం.మీ కాలిబాటలను ఏర్పాటు చేసుకోవాలని, చదరపు మీటర్‌కు 66 మొక్కలు ఉండేలా చూసుకోవాలన్నారు. తద్వారా మొక్కకు పోషకాలు సమృద్ధిగా లభిస్తాయని వివరించారు. అలాగే రబీ సీజన్‌కు సంబంధించి పంట నమోదు త్వరగా పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయం ఏడీఏ బాలవర్ధి, ఎమ్మిగనూరు ఏడీఏ మహమ్మద్ ఖాద్రి, ఏఓ మద్రి స్రవంతి, ఏఈఓ సురేంద్రగౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా సాయిబాబా మందిర వార్షికోత్సవం



పూజలందుకున్న సాయిబాబా

ఆదోని అర్బన్ : పట్టణంలోని సాయిబాబా మందిరం 23వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5 గంటలకు కాకడ హారతి, బాబాకు పంచామృతాభిషేకం, 6 గంటలకు విష్ణుసహస్రనామ పారాయణ, ఉదయం 7 గంటలకు బాబావారికి అష్టోత్తరం, 12 గంటలకు మధ్యాహ్న హారతి, 12:30 గంటలకు సాయిబాబా భజన, మధ్యాహ్నం 1.30 గంటలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టినట్లు కమిటీ సభ్యులు టి.జి.రాంప్రసాద్, వీరస్వామి, డీవీవీ ప్రసాద్ తెలిపారు.

వీధి బాలలను చేరదీద్దాం

ఆలూరు రూరల్: వీధి బాలబాలికలను చేరదీసి హక్కులను కల్పించాలని ఆలూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి తరణి అన్నారు. వీధి బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక కోర్టు ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పుట్టగానే తల్లిదండ్రులు వదిలేసిన పిల్లలు, అనాథలు, ఇంటి నుంచి పారిపోయిన పిల్లల జీవితాలు చిన్న వయసులోనే మసిబారి పోతున్నాయన్నారు. మధురమైన బాల్యాన్ని నోచుకోని వీధి బాలలను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వారిని అక్కున చేర్చుకుని పాఠశాలల్లో చేర్పించి ఉన్నత విద్యావంతులను చేయాలన్నారు. ఇందుకు స్వచ్ఛంద సంస్థలు, సామాన్య ప్రజలు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో బార్ అండ్ అసోసియేషన్ సభ్యులు, ఐసీడీఎస్ అధికారులు, పోలీసులు హాజరయ్యారు.

ఎకరాకు రూ.లక్ష పరిహారం ఇవ్వాలి

ఆదోని రూరల్ : బీమా పరిహారం ఎకరాకు రూ.లక్ష చొప్పున అందజేయాలని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆదోనిలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా చేపట్టారు. అలాగే మండలంలోని కల్లుబావి, పాండవగల్లు, కుప్పగల్లు, గణేకల్, ధణాపురం, సంతెకూడ్లూరు, నాగనాథనహళ్లి గ్రామాలో ఆందేళనలు చేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కె.వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి అయ్యప్ప, అధ్యక్షులు శేఖర్ మాట్లాడారు. ఖరీఫ్‌లో ఆదోని మండలంలో దాదాపు 12 వేల ఎకరాల్లో మిరప పంట సాగుచేశారన్నారు. అయితే అధిక వర్షాల వల్ల తామర పురుగు ధాటికి పంట పూర్తిగా దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఎకరాకు దాదాపు రూ.లక్ష వరకు పెట్టుబడి పెట్టి రైతులు నష్టపోయారన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ రజనీకాంత్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి లింగన్న, మండల కార్యదర్శి తిక్కప్ప, రైతుసంఘం నాయకులు మునిస్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తు కోసం సీజనల్ హాస్టళ్లు



మాట్లాడుతున్న రాజశేఖర్

కౌతాళం: వలసల నివారణకు, విద్యార్థుల భవిష్యత్తు కోసం సీజనల్ హాస్టళ్లు ఎంతగానో ఉపయోగపడుతాయని ఏపీఎం రాజశేఖర్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ప్రహ్లాదాచారి అన్నారు. మంగళవారం కౌతాళంలోని కన్నడ ప్రాథమిక పాఠశాలలో సీజనల్ హాస్టల్‌ను ప్రారంభించారు. ఏపీఎం మాట్లాడుతూ వలసల నివారణతో పాటు బడిబయట పిల్లలు లేకుండా చేయడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందన్నారు. విద్యార్థులకు ఉదయం టిఫిన్‌తో పాటు మధ్యహ్న భోజనం, రాత్రి భోజనం కూడా ఉంటుందన్నారు. రాత్రి పూట తల్లిదండ్రులు లేకుంటే వారి బంధువుల వద్ద ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పాల్‌దినకర్, ఉప సర్పంచ్ తిక్కయ్య, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, మాజీ ఎంపీటీసీ చౌదరిబసవ, గురుగౌడ్, రాజ్‌అహ్మద్, అబ్దుల్‌సమద్, వీరేష్, మోదీన్‌బాషా పాల్గొన్నారు.